

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


గుంటూరు పల్నాడు

సోమవారం 14 జులై 2025 - పేజీలు 8




# రెడ్ క్రాస్ భవనం అందుబాటులోకి తీసుకురావాలి






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** శిథిలావస్థకు చేరకముందే రెడ్ క్రాస్ బిల్డింగును అందుబాటులోకి తీసుకురావాలని నరసరావుపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు 60 సంవత్సరాల క్రితం అప్పటి రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీగా ఉన్న ప్రముఖ న్యాయవాది కీర్తిశేషులు కాకుమాను సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో నరసరావుపేట ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన రెడ్ క్రాస్ భవనం ఎంతో బలంగా ఉందని దాన్ని ఉపయోగంలో తీసుకురాకుండా గత రెడ్ క్రాస్ సొసైటీ అధిపతులు ఉన్నారని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొత్త కమిటీ అయిన రెడ్ క్రాస్ బిల్డింగు కు చిన్న చిన్న మరమ్మత్తులు చేయించి వాడుకులోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. దశాబ్ద కాలం కంటే ముందు ఇక్కడి నుంచే రెడ్ క్రాస్ యాక్టివిటీస్ కొనసాగాయని కొంతమంది రెడ్ క్రాస్ మెంబర్స్ గుర్తు చేశారు .

# సత్తెనపల్లి తాలూకా సెంటర్లో ఆక్రమణలు తొలగింపు

▶ త్వరలో బస్సు షెల్టర్ ఏర్పాటు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని తాలూకా సెంటర్, అన్న క్యాంటీన్ వద్ద గల ఆక్రమణ దుకాణ షాపులను మున్సిపల్ అధికారులు ఆదివారం తొలగించారు. తాలూకా సెంటర్ నుండి గుంటూరు వైపు వెళ్లే ప్రయాణికులకు బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండనకా వాననకా బస్ వచ్చేంతవరకు ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సమ్మర్ లో ప్రయాణికుల శ్రేయస్సుకోసం తాత్కాలిక చలువ పందిళ్ళను ఏర్పాటు చేశారు. వేసవి తాపం తీరగానే ఆ పందిళ్ళను తీసివేశారు. ఈ క్రమంలో ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా ఉండేందుకు దీర్ఘకాలిక ప్రయాణికుల ప్రయోజనాల కోసం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని అక్కడ వున్న ఆక్రమణ దుకాణాలను తొలగించారు. ఆక్రమణలు తొలగించి బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పట్టణవాసులు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి : డాక్టర్ రమేష్




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ కోరారు. ఆదివారం చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నెల రోజులపాటు చెట్లను నాటే కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రి,ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మరియు గ్రామ సచివాలయం వద్ద నాటారు. మట్టిలో చేతులు హృదయంలో దేశం ఉద్యమ లక్ష్యం తెలియజేస్తూ సీఐ ఓ చిన్నారుల చేత మొక్కలను నాటించారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మరియు సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.

# సుపరిపాలన ద్వారా ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం : కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** సుపరిపాలన ద్వారా ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం కూటమి ప్రభుత్వం అందిస్తుందని స్థానిక శాసనసభ్యులు కన్నాలక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఆయన ముప్పాళ్ల మండలం, కుందూరువారిపాలెం గ్రామం నందు జరిగిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో నేరుగా ఆయన చర్చించి పథకాల గురించి తెలుసుకున్నారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఆయన స్వయంగా స్థానికులకు వివరించారు. ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని మై టిడిపి యాప్ లో స్వయంగా నమోదు చే శారు. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో మరింత నిధులు తీసుకువచ్చి సత్తెనపల్లి అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తామని కన్నా చెప్పారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేన న్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, యువతకు ఉద్యోగాలు అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఆగష్టు 15వ తారీకు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ ప్రమాణ స్వీకారం

**అధ్యక్షులుగా డా. ఆతుకూరి వీరా**




**గుంటూరు, మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినీయల్ ప్రమాణ స్వీకార మహొత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా డా. ఆతుకూరి వీరా (వీర రాఘవరావు), కార్యదర్శిగా సంతోష్ కుమార్ చవెరా, ట్రెజరర్ గా కోటా మురళీకృష్ణ లు వేరువేరుగా ప్రమాణస్వీకారం చేశారు. వారి చేత ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ ఎలెక్ట్ 2026-27 ఉదయ్ పిలాని గారు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం గుంటూరు నగరం జెకెసి కళాశాల రోడ్డులోని శ్రీ మౌర్య కన్వెన్షన్ లో జరిగింది. ఈ సందర్భంగా దాతల సహకారంతో సుమారు లక్ష రూపాయలు విలువైన రెండు బ్యాటరీ వీల్ చైర్ లను వికలాంగులకు (నడవలేని యువతకు) కు అందజేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా క్లబ్ వ్యవస్థాపకులు, పూర్వపు జిల్లా గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, అసిస్టెంట్ గవర్నర్ కూనాల వెంకట భాస్కరరావు విచ్చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లా అధ్యక్షులు డా? ఆతుకూరి వీరా మాట్లాడుతూ... "కష్టపడకుండా ఏదీ రాదు" అనే సూక్తితో క్లబ్ కార్యకలాపాలను ఉన్నత స్థాయిలో నిర్వహిస్తామన్నారు. మంచి లక్ష్యాలతో.. ఉన్నత ఆశయాలతో .. సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. గతంలో అధ్యక్షులుగా పనిచేసిన పెద్దలు సిమెంట్ రోడ్డు లాంటి మంచి మార్గాన్ని ఏర్పాటు చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రతి నెల ఒక మంచి కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించుకున్నట్లు వివరించారు. రోటరీ ఫౌండేషన్ ఫండ్ పెంచే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహతి స్వర సుధ.. ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వచ్చిన మొత్తంతో పేదలకు సేవ చేస్తామని డా. వీర వివరించారు. అలాగే ప్రతి నెల ఒక వృదాశ్రమంలో డెంటల్ క్యాంప్ నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం నెలవారీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెంటినియల్ క్లబ్ సభ్యులు, గుంటూరు పరిసర ప్రాంత ఇతర రోటరీ క్లబ్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి మాటలు వద్దు నిర్దిష్టమైన హామీలతో సమస్యలు పరిష్కరించాలి




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం సానుభూతి మాటలు కాకుండా నిర్దిష్టమైన హామీలతో సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (సిఐటియు) కె. ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. నరసరావుపేట పట్టణంలో ఇంజనీరింగ్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అర్ధాకలితో అలమటిస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబాలను పస్తుల నుండి గట్టెక్కించాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నాటి నుంచి నేటి వం-కూ అనేక రకాలుగా యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విన్నవిస్తూనే ఉన్నామని అయిన పట్టించుకోకపోవడంతో రాష్ట్రం లోని 50 మున్సిపాలిటీ లలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళ్లారన్నారు. ప్రజారోగ్యం, అవసరాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. గడిచిన 7 ఏళ్లుగా కేటగిరీల నిర్ణయంలో జరిగిన తప్పులను సరిచేసి జిఓ నెం.36 ప్రకారం వేతనాలు, స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. 2018లో టిడిపి హయాంలో చేపట్టిన పోరాటం ఫలితంగా జిఓ నెం 30 విడుదల చేసిందని గుర్తు చేశారు. అయితే తక్కువ కేటగిరీలను నిర్ణయించడంతో నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ కార్మికులు తక్కువ వేతనాలకు పనులు చేయాల్సి వస్తుందన్నారు. తాము అధికారంలోకి వస్తే పారిశుధ్య కార్మికులకు రూ 18 వేలు వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని మండిపడ్డారు. కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలన్నారు. పరిసరాల శుభ్రతకు ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించి వారి సేవా కోణంలో చూసి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలన్నారు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బెదిరింపులు మానుకోకపోతే కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని సిఐటియు అగ్రభాగాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షేక్. సిలార్ మసూద్, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు షేక్ చిన్న, అల్లాబక్షు, సోమశేఖర్, కె.శ్రీను, బాలాజీ సింగ్, బి.శ్రీను, కిరణ్ కుమార్, మురళి, సామ్రాజ్యం, వెంకట్, వాసు, ఖాదర్, గౌస్, మాలిక్, సురేష్, రంగనాయకులు, కోటేశ్వరావు, షేక్ ఖాన్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మంచి సేవలందిద్దాం

▶ **రోబరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ప్రెసిడెంట్ నంబూరు కృష్ణమూర్తి**



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :**
పేద ప్రజలకు మంచి సేవలందిద్దామని రోబరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ప్రెసిడెంట్ నంబూరు కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం నగరంలోని ఓ హొటల్లో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఫస్ట్ బిజినెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నంబూరు కృష్ణమూర్తి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలను ప్రజలకు చేరువచేద్దామన్నారు. అలాగే రోబరీ క్లబ్ గుంటూరు ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్య, వైద్యం, పర్యావరణం వంటి రంగాల్లో రోటరీ క్లబ్ చేసే కృషి సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సెక్రటరీ శ్రీధర్‌బాబు,ట్రెజరర్ ఏ.వి హరనాథ్, అసిస్టెంట్ గవర్నర్, కెవి భాస్కర్, ట్రైనర్ అనిల్ హరనాథకా, డైరెక్టర్స్ చదలవాడ రఘురామ్,ఎల్ చంద్రశేఖర్ ,తుమ్మల శ్రీనివాస్, ఇతర డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేశారు. పాస్ట్ ప్రెసిడెంట్ పివి సత్యనారాయణ, తానుగుంట్ల అప్పారావులు పాల్గొని బోర్డుకు శుభాకాంక్షలు తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

- నేర ప్రవృత్తిని విడనాడాలి
- రౌడీ షీటర్లు భూ దందాలు, సెటిల్మెంట్లు, గొడవలకు దిగితే కఠిన చర్యలు
- పిడియాక్ట్ లు, కేసులు నమోదు చేస్తాం
- మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు భూదందాలకు పాల్పడకూడదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు నార్త్ సబ్ డివిజన్ డి.ఎస్.పి మురళీకృష్ణ, సీఐ వై శ్రీనివాసరావు సూచనలతో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, పాల్పడకూడదని,గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదర్శలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. రౌడీ షీటర్లు బ్యాచ్ లను టీములను నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని, అలా కాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్ట్ లు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, భూ దందాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్లు బదిలీలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్:** జిల్లాలో పలువురు డిప్యూటీ తహసీల్దార్లు బదిలీలు అయ్యారు. కలెక్టర్ అరుణ్ బాబు డీటీ లకీ జిల్లా లో అంతర్గత బదిలీలు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు....


టీ.కొండారెడ్డి ని నకరికల్లు
అరుణదేవి ని బెల్లంకొండ
షేక్. సాల్మన్ ను నాదెండ్ల
ఎస్.శ్యామలత ను పెదకూరపాడు
కే.శ్రీనివాసరావు ను నరసరావుపేట
బీ.సుబ్బారావు ను శావల్యాపురం
పీ.తులసీరామ్ ను నూజెండ్ల
జీ.వెంకటరమణ ను రెంటచింతల
పీ.బ్రహ్మయ్య ను దాచేపల్లి
కే.రాజశేఖర్ నాయక్ వెల్దుర్తి
పీ.వెంకటరెడ్డి రొంపిచర్ల
కే.బాలవెంకటేష్ ముప్పాళ్ల
ఎన్.అనురాధ ను యడ్లపాడు
షేక్. బాషా ను మాచర్ల
ఎం.రాజా ను అమరావతి
పీ. శ్రీనివాసరావు ను నరసరావుపేట
సీహెచ్.లక్ష్మీప్రసాద్ ను సత్తెనపల్లి
పీ.నరసయ్యను బొల్లాపల్లి, ఐ.ఫణీంద్రను గురజాల ఆర్డీవో కార్యాలయానికి, జీ.విద్యాసాగర్‌ను కారంపూడికి ... బదిలీ చేస్తూ కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# రిజిస్ట్రేషన్‌లు నిలుపుదల

## నిషిద్ధ జాబితాలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రర్లకు ఏడేళ్లు జైలు శిక్ష

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువును పొడిగించింది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లను మరో రెండు నెలలు పొడిగిస్తూ రెవెన్యూ శాఖ నిర్ణయం తీసుకుంది.. ఈ మేరకు స్పెషల్ సీఎస్ జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిషిద్ధ జాబితా నుంచి ఎసైన్డ్ భూములను తొలగించడంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈ అంశంపై ప్రభుత్వం విచారణ చేస్తోంది.. దీనికి సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం అక్టోబరులో ప్రభుత్వానికి నివేదిక అందజేయనుంది. అందుకే రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువును పొడిగించారు.

గత ప్రభుత్వ హయాంలో దాదాపు 5 లక్షల ఎకరాల ఎసైన్డ్ భూములను నిషిద్ధ జాబితా నుంచి తొలగించారు. అయితే నిబంధనల ప్రకారం 20 ఏళ్లు దాటిన భూములను మాత్రమే తొలగించాల్సి ఉంటంది. కానీ గత ప్రభుత్వం ఆ నిబంధనలను ఉల్లంఘించగా.. దాదాపు 25 వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఈ అంశంపై ప్రభుత్వం విచారణ చేస్తుండగా.. భూ సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీన కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అక్టోబర్ నాటికి ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారంపై ప్రభుత్వానికి తుది నివేదిక ఇస్తుంది. ఆ తర్వాత ఈ భూముల అంశంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తుల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగితే వాటిని రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్ నేతృత్వంలోని కమిటీకి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఆమోదం పొందిన బిల్లు అమల్లోకి వచ్చింది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో జరిగే అక్రమ రిజిస్ట్రేషన్లను అడ్డుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, బ్రాండెడ్ కంపెనీలతో వ్యాపారం చేసే ఒప్పందాలపై స్టాంప్ డ్యూటీని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం సివిల్ కోర్టులకు మాత్రమే అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం ఉంది. 2023 మార్చి 20న అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి జాతీయ రిజిస్ట్రేషన్



చట్టం-1908ను సవరించగా.. (AP యాక్ట్ అమెండ్‌మెంట్-2023) బిల్లును శాసనసభ ఆమోదించింది. తాజాగా రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు.

'ఒకవేళ ఏవైనా రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగాయని ఫిర్యాదులు వస్తే.. జిల్లా రిజిస్ట్రార్ వాటిని పరిశీలిస్తారు.. ఆధారాలు ఉంటే కలెక్టర్ నేతృత్వంలోని కమిటీకి సిఫార్సు చేస్తారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, ఇతర అధికారులు ఉంటారు. నిషిద్ధ జాబితాలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ చేసినా, ఒకే ఆస్తికి రెండుసార్లు రిజిస్ట్రేషన్ చేసినా, కోర్టు అటాచ్‌మెంట్‌లో ఉన్న వాటికి రిజిస్ట్రేషన్ చేసినా సబ్-రిజిస్ట్రార్లకు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఒకవేళ సబ్-రిజిస్ట్రార్ వల్ల కొనుగోలుదారులకు నష్టం వాటిల్లితే ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## విద్యుత్ కోతలతో రోడ్డెక్కిన జనం

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పత్తిపాడు గ్రామంలోని ఒకటో వార్డులోని గ్రామ ప్రజలు గత రెండు రోజులుగా ఇస్తానుసారంగా కరెంటు కోతలు విధిస్తున్నారని అదేమని ప్రశ్నిస్తే మీకు చేతనయం చేసుకోండి మేము చేయము అంటూ కరెంటు సిబ్బంది ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు అంటూ ఆగ్రహించిన వార్డు ప్రజలు గుంటూరు పర్చూర్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు విద్యుత్ శాఖ అధికారులు వచ్చి మా సమస్యను పరిష్కరించే అంతవరకు ఎక్కడి నుంచి కదిలేది లేదంటూ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది

## రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక వినుకొండ రోడ్ లోని రోటరీ కమ్యూనిటీ హాల్లో నరసరావుపేట రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. హరిహర ప్రసాద్ డిస్టిక్ గవర్నర్ నామిని రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 3150, అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య లు ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, ఫాస్ట్ గవర్నర్లు కె.పి. రంగారావు, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దిన్, సెక్రటరీ భవనం పునీందర్ రెడ్డి, ట్రెజరర్ కట్టమూరి ఆంజనేయులు, రోటరీ క్లబ్ డైరెక్టర్లు ఎస్ . కె.జిలాని మాలిక్, పి.శివ నాగరాజు, సిహెచ్ నాగలక్ష్మి సునీత, జమ్ముల రాధాకృష్ణ, వేమా వెంకటేశ్వరరావు, పోటు అచ్యుత్, పాశం కృష్ణారావు, పులిపాటి రమేష్, లింగ ఆంజనేయులు, ఫాస్ట్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు వీరాంజనేయులు, చేకూరి సాంబశివరావు, రాయల శ్రీనివాసరావు, మామిడి సుబ్బారావు, మురారిశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి, ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ షేక్ మస్తాన్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రొటేరియన్లు తమ తమ వృత్తి వ్యాపారాలలో, అనేక రంగాలలో బిజీగా ఉన్నప్పటికీ సమాజ హితం కోసం పాటుపడాలనే లక్ష్యంతో సేవా ప్రాజెక్టులు రూప కల్పన చేయడం అభినందనీయమని, రోటరీ సభ్యుల సహకారంతో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలగడం,ప్రతి కమిటీ పదవి కాలంలో పోలియో అరికట్టడం కోసం అవగాహన సదస్సులు, దివ్యాంగులకు వీల్ చైర్స్, కృత్రిమ పరికరాలు, అక్షరాస్యతాను పెంచే విధంగా పాఠశాలలకు మౌలిక వసతులు, మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేయుట, ఆయా సేవా కార్యక్రమాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరిస్తూ, రాజకీయాలకు, కులమతాలకు, ప్రాంతాలకు, అతీతంగా రోటరీ సేవాలు విస్తృత పరిచే విధంగా కృషి చేస్తుందని కొనియాడారు.

## ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవం



**నకరికల్లు.మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామంలో ఎన్టీ రామారావు విగ్రహావిష్కరణ సందర్భంగా శాసనసభ్యులు కన్నా మరియు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్. నాగోతు చౌరయ్య పాల్గొన్నారుఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని ఎన్టీఆర్ ఆ రోజుల్లోనే చెప్పారు, ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం ఆయన ఆశయాలను ఆచరణలను మనం ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతో ఉంది, అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయంలోనూ ఎన్నో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు భవిష్యత్తులో కూడా ఎన్టీఆర్ పేరు చిరస్మరణీయంగా మిగిలిపోయేలా సేవా కార్యక్రమాలు. చేపడతామని ఆయన అన్నారు ఈ నకరికల్లు మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల ఆవల రాజు. సాగి శ్రీనివాసరావు. వివిధ పదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు

# వెన్నాదేవిలో శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న : కన్నా





**సత్తెనపల్లి :** సత్తెనపల్లి మండలం వెన్నాదేవి వావిలాల నగర్ నందు కోటి ముప్పై రెండు లక్షల యాభై వేల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ కళ్యాణమండపం నకు శంకుస్థాపన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం చేసి,రేపో్కొ బ్యాంకు వారు 61 మంది ఒంటరి మహిళలకు స్వయం ఉపాధి కొరకు ఉచిత కుట్టు మిషన్,లు విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించరు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమితోనే సుపరిపాలన సాధ్యం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం పాతూరు బండ్లమూడి వారి పేట, శివాలయం ఎదురు బజారు, యాదవ పాలెం ఏరియాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారం జరిగింది పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి గ్రామంలో వారికున్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం –జనసేన – బిజెపి పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.


# సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా భాష్యం ఉద్యోగుల వేధింపులు

**గుంటూరు :** చంద్రమౌళి నగర్‌లోని భాష్యం విశ్వకర్మ జూనియర్ కాలేజీ యాజమాన్యం ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థినికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తోంది. భాష్యం విద్యాసంస్థలో పని చేసే ఉద్యోగి కుమార్ సంబంధిత విద్యార్థి తల్లిదండ్రుల వద్ద కొంత డబ్బులు తీసుకుని ఇంతవరకూ విద్యాసంస్థలకు చెల్లించలేదు. ఆ విద్యార్థి ప్రస్తుతం బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇంజనీరింగ్ కాలేజీ వారు సర్టిఫికెట్ల కోసం రోజూ విద్యార్థిని అడుగుతున్నారు. ఈ విషయం భాష్యం కాలేజీ డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా తాత్సారం చేస్తున్నారు. దీంతో ఆ విద్యార్థి, తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. విద్యార్థి సర్టిఫికెట్లు లేనిదే కాలేజీకి వెళ్లనని, దీంతో తన చదవుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని బాధపడుతోంది. ఈ విషయం డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ గారు, సంబంధిత విద్యాశాఖాధికారులు ఈ విషయంపై ఎంక్వయిరీ వేసి వెంటనే సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి నీచ ఉద్యోగుల వల్ల కనీసం ఆడపిల్లలు చదువకోలేకపోతున్నారు.

# పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై మంత్రి ఆగ్రహం

- అధికారుల తీరుపై అసంతృప్తి
- పద్దతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక





**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చెత్త, కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఆదివారం ఉదయం 5.30 గంటల నుండే ఆకస్మికంగా పర్యటించారు. చినరావూరు పార్కు వద్ద నుండి ప్రారంభమై చిన్నారావు వాటర్ ట్యాంక్ మీదుగా దేవి చౌక్ వరకు ఆయన పర్యటన కొనసాగింది. పలు వీధుల్లో రోడ్లపై చెత్త కనిపించడం అ సమయంలో చెత్తను పారిశుధ్య సిబ్బంది తొలగిస్తుండాన్ని గమనించారు. అలాగే కార్మికులు కాల్వలు బాగుచేయడం గమనించి హడావుడి పనులు చేయవద్దని పద్దతి మార్చుకోవాలని అధికారులని ఆదేశించారు. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం అయితే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డిపో రోడ్డులో కాల్వలు వ్యర్థాలతో నిండిపోయి మురుగు నీరు పారుదల లేకపోవడాన్ని పరిశీలించిన ఆయన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్ని సార్లు చెపుతున్నా మార్పురాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కార్మికులు వార్డుల్లోకి రావడం లేదని దీనివల్ల వార్డుల్లో అధ్వాన పరిస్థితులు నెలకొంటున్నాయని 15 వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులు, రోజు వారి కూలీల హాజరు, పని వివరాలపై ఆడిట్ చేయాలని మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వా ఏసుబాబు ను ఆదేశించారు. అనంతరం కార్మికుల అటెండెంట్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. పీ 4 క్రింద కార్మికులకు ఇన్సురెన్స్ పాటు గ్లౌజులు, బూట్లు వంటివి అందచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడు తూ తెనాలి పురపాలక సంఘానికి గతంలో ఉన్న కీర్తి పూర్తిగా అంతరించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య విభాగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. జనాభా పెరిగిన రీతిలో కార్మికులు పెరిగక పోవడం వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయని గుర్తించామన్నారు. ప్రణాళికా బద్ధంగా సరిచేసేందుకు కృషి చేస్తామని మంత్రి మనోహర్ చెప్పారు. కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మీపతి, కౌన్సిలర్ కుర్రా సుజాత, ఎంపీటీసీ అమ్మిశెట్టి హరికృష్ణ, టీపీవో సాంబశివరావు, జనసేన నాయకులు హరిదాసు గౌరి, బండారు రవి శంకర్ పలువురు శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కేంద్ర కేబినెట్‌లో ఏపీకి మరో బెర్తు

- బీజేపీ అధినాయకత్వం సిద్ధం
- ఎంపీ బాలశౌరి, నాగబాబుకు ఛాన్స్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

ఏపీ రాజకీయాల్లో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. ఢిల్లీ కేంద్రంగా ఏపీలో కొత్త వ్యూహాల పైన మంత్రాంగం సాగుతోంది. బీజేపీ ఏపీ అధ్యక్షుడిని ఖరారు చేసిన బీజేపీ నాయకత్వం ఇప్పుడు ఇక భవిష్యత్ రాజకీయం పైన ఫోకస్ చేసింది.

త్వరలో పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న వేళ కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి జనసేనకు కేంద్ర కేబినెట్ లో బెర్తు కల్పించాలని భావిస్తోంది. ఈ మేరకు చర్చలు సాగుతున్నట్లు సమాచారం. అయితే, ఇక్కడే అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

**మంత్రివర్గ విస్తరణ :**

ఢిల్లీ కేంద్రంగా ఏపీ రాజకీయాల పైన కీలక మంత్రాంగం సాగుతోంది. ప్రధాని మోదీ తన కేబినెట్ ను ప్రక్షాళన చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో బీహార్ ఎన్నికలు జరగనుండగా.. ఆ తరువాత తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లోనూ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. దీంతో.. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ అధినాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతు న్నాయి. ఈ రెండు రాష్ట్రాల కు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత దక్కనుంది. తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ అన్నామైలకు కేంద్ర మంత్రి పదవి దాదాపు ఖాయమైంది. అదే సమయంలో ఏపీ నుంచి రెండు మిత్రపక్ష పార్టీలు ఉండగా.. కేంద్రంలో రెండు మంత్రి పదవులు ఉన్నాయి. ఏపీ బీజేపీ నుంచి ఒకరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.

**జనసేనకు ఛాన్స్ :**

ఏపీ నుంచి కేంద్రంలో టీడీపీ నుంచే ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. జనసేన నుంచి అప్పట్లో అవకాశం ఇచ్చినా.. పవన్ ఆసక్తి చూపలేదు. టీడీపీకి ఒక కేంద్ర మంత్రి, మరొకటి సహాయ మంత్రి పదవి దక్కాయి. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు. కాగా, ఇప్పుడు మారుతున్న సమీకరణాల్లో భాగంగా కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో బెర్తు ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏపీ కేబినెట్ లోనూ బీజేపీకి మరో మంత్రి పదవి పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు కీలకం కానున్నాయి. కేంద్ర కేబినెట్‌లో మంత్రి పదవి తీసుకోవాలని పవన్ తాజా ఆలోచనగా తెలుస్తోంది. పవన్ నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కాగా, అందులో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. నాగబాబును రాష్ట్రంలో కాకుండా కేంద్ర మంత్రిగా పంపించే ప్రతిపాదన పైన పవన్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

**సమీకరణాలే కీలకం :**

అయితే, జనసేన కు రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాధాన్యత పెంచి.. కేంద్ర కేబినెట్ లో మరో స్థానం తీసుకోవాలనే ఆలోచనలో టీడీపీ ఉందనే చర్చ సాగుతోంది. అదే జరిగితే ప్రాంతీయ – సామాజిక సమీకరణాల్లో భాగంగా రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకా శం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో చిత్తూరు, హిందూపూర్ ఎంపీల్లో ఒకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న చంద్రబాబుతో ఢిల్లీ పెద్దలు కేంద్ర కేబినెట్ విస్తరణ అంశం చర్చించే అవకాశం ఉంది. కాగా, చంద్రబాబు – పవన్ ఏపీ నుంచి ఎవరికి కేంద్ర కేబినెట్ లో అవకాశం ఇవ్వాలి.. తద్వారా ఏపీ కేబినెట్ లో నాగబాబు ఎంట్రీ.. మార్పుల గురించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వర ప్రసాద్



**చిలకలూరి పేట, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు, కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ అన్నారు. మండలంలోని వేలూరు గ్రామంలో శనివారం రాత్రి లెనిన్ యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మారుతీ వం–ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పద వుల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పని చేయదని ప్రజల పక్షాన పోరాటాలు చేసి ప్రజా సంక్షేమ కోసం పాటు పడు తుందని వెల్లడించారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను భారతకమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపిందని, పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిలో భాగంగా శాఖ, మండల, జిల్లా మహాసభలు జరుపుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లాల్లోని శాఖలు మండల పట్టణ నియోజక వర్గ జిల్లాల మహాసభలు కొన్ని పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ సందర్బంగా లెనిన్ శాఖ కార్యదర్శిగా బొంతా కోటిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, గ్రామ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల,నాయకులు బొంత ధనరాజ్,మాజీ ఎంపీటీసీ బొంత సుబ్బారావు, బొంత వినయ్,బొంత రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమైన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలోగల శ్రీ మహంకాళి అమ్మవారు ఆదివారం శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకి దర్శనమైనారు. శ్రీ మహంకాళి అమ్మవారి దేవాస్థానం నందు ఆషాడ మాసం మూడవ ఆదివారం సందర్భంగా. శ్రీ మహంకాళి అమ్మవారిని. ఆలయ పూజారులు శాకంబరీ దేవిగా అలంకరించడంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారులు. తారకనాథ్ , సుబ్రహ్మణ్య శర్మ ,మణిశర్మ, ప్రదీప్ శర్మ పూజలు నిర్వహించగా మహిళలు ,భక్తులు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె సునీల్ కుమార్ ,ఆలయ ట్రస్ట్ దేవభక్తిని రంగ ప్రసాద్, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి 9 మంది వ్యక్తులు అరెస్టు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో శావల్యపురం మండలం కారుమంచి గ్రామం సపోటా తోట నందు పేకాట ఆడుతున్న వారిని తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన శావల్యాపురం ఎస్ఐ ఎల్ లోకేశ్వరరావు పేకాట ఆడుచున్న 9మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 1,54,800/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగినది. శావల్యపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని శావల్యపురం ఎస్సై లోకేశ్వరరావు హెచ్చరించారు.

## దుగ్గిరాలలో ఘనంగా అమ్మవార్లకు ఆలయ సారే కార్యక్రమం

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి ఆడపడుచులు 108 రకాల సారెను ఆలయంలో అమ్మవారికి ఆదివారం ఆడపడుచులు అందించే కార్యక్రమం గ్రామములో అత్యంత వైభవంగా జరిగింది . అమ్మవారికి పసుపు కుంకుమ చందనంతో పాటుగా పంచామృత అభిషేకం చేసి ఆడపడుచులు అందరూ కూడా అమ్మవారికి తీసుకొచ్చిన పసుపు కుంకుమలతో సారే కార్యక్రమాన్ని అర్చకుల సమక్షంలో. సమర్పించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. ప్రకృతిలోని సిరిసంపదలు సౌభాగ్యములు సకల జనులకు సమృద్ధిగా అందిస్తుందనే. ప్రగాఢ విశ్వాసంతో అమ్మవారికి పసుపు కుంకుమలు అందజేశారు. ఆడపడుచుల సౌభాగ్యములు ,సిరిసంపదలను అమ్మవారు చల్లగా నిండు నూరేళ్లు కాపాడుతుందనే నమ్మకంతో ఆడపడుచులు అందరూ ఆదివారం హాజరై అమ్మవారికి సా రే కార్యక్రమాన్ని సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు..

## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

▸ శివ నాగేశ్వరరావు ఆరోపణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైకాపా బీసీ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రాజారపు శివ నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జడ్పీ ఛైర్ పర్సన్ బీసీ మహిళ అయిన ఉప్పాల హారిక, ఆమె భర్త రాముల పై టీడీపీ గుండాలు మద్యం, గంజాయి సేవించి వారిపై రాళ్లు, కర్రలు, రాడ్లతో దాడి చేసి కొట్టండి, చంపండి అని కేకలు వేసి కారుని ముందుకి కదలనివ్వకుండ రోడ్డు పై దాడి చెయ్యడం అమానుషం, అప్రజాస్వామికం అన్నారు. బీసీ మహిళల పై కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటి దౌర్జన్యాలు, దాడులు ఎక్కువ అయ్యాయి అనడానికి ఇది ఒక ఉదాహరణ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపిస్తోందని, మహిళలకి రక్షణ లేదని పోలీసుల సమక్షంలోనే టీడీపీ గుండాలు దాడి చెయ్యడం దారుణమన్నారు. ఒక మహిళ హోం మంత్రి అయ్యి ఉండి మహిళలకి రక్షణ లేదని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులను కూటమి ప్రభుత్వం మానుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. దాడి చేసిన టీడీపీ గుండాలను కఠినంగా శిక్షించాలని, మహిళలకి రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకూరపాడు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల తాసిల్దార్ ధనలక్ష్మి తెలిపారు. మండల అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ప్రజావేదిక కార్యక్రమంలో తెలియపరిచి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ తెలియజేశారు.

## రామాపురం,బుచ్చయ్య పాలెంలో ఇంటింటికి టిడిపి నాయకులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
మండలంలోని రామాపురం, బుచ్చయ్య పాలెం గ్రామాలలో టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఇంటింటికి పర్యటించారు. ఆదివారం ఆ గ్రామంలోని ఇల్లులు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం టిడిపి నాయకుడు కొరిటాల మస్తానరావు, మండల టిడిపి అధ్యక్షులు వై బ్రహ్మయ్య, బెల్లంకొండ రాంగోపాలరావు, గళ్ళా బాబురావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, పరుచూరి పూర్ణచంద్రరావు, కొండవీటి ప్రసాద్, కావూరి సుజాత, షేక్ ముంతాజ్, మలాట్ రఫీ ,అజ్మల్ల, గంగినేని లీలావతి, పలువురు నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజధాని అమరావతిలో భూమి లేని నిరుపేదలకు పింఛన్లు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాజధాని అమరావతిలో భూమి లేని నిరుపేదలకు పింఛను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మొత్తం రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛను మాజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం ఈ పింఛన్నలను రద్దు చేసింది. ఇటీవల జరిగిన భేటీలో పింఛన్ల పునరుద్ధరణకు మంత్రి మందడలి ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్?కుమార్?ఆదేశాలు ఇచ్చారు. రాజధాని నగర నిర్మాణంతో జీవనోసపాధి కోల్పోయిన దృష్ట్యా పింఛను ఇవ్వనుంది. 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలకు పింఛను పునరుద్ధరించారు. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో భూమి లేని వారి జీవనానికి పదేళ్లపాటు ప్రతి నెలా పింఛను సదుపాయాన్ని కల్పించారు. పొలాలను రాజధాని నిర్మాణానికి ఇచ్చినందున వారి జీవనానికి ఇబ్బంది లేకుండా అప్పట్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం సీఆర్డీఏ పింఛను ఇస్తోంది. ఈ మొత్తం నిరుపేదలకు ఆసరాగా ఉండేది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రాంతంలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పింఛన్లను పెండింగ్?లో ఉంచారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ పింఛన్లను పునుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదే విధంగా నేలపాడులో ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ పెండింగ్ పనులకు ఈ రోజు నిధులు కేటాయించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల పెండింగ్?పనుల పూర్తికి నిధులు పూర్తి అందజేయనున్నారు. దీనితో పాటు అఖిల భారత సర్వీసుల అధికారుల క్వార్టర్ల పెండింగ్ పనులు కూడా పూర్తి చేయనున్నారు. వీటికి కూడా నిధులు విడుదల చేశారు. మొత్తం రూ. 534.70కోట్ల నిధుల మంజూరుకు పరిపాలన పరమైన అనుమతులు ఇచ్చారు. ఈ మేరకు సురేష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : వైసీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :**
కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును వారికి వివరించాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు అమలు చేయలేని హామీలను బాండ్ల రూపంలో ఇచ్చి, నేటికీ వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 13వ వార్డు కౌన్సిలర్ షేక్ మీరాబి ఆధ్వర్యంలో జరిగిన 13వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి పాల్గొన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను వైఎస్సార్‌సీపీ శ్రేణులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అమలు కాని హామీలు ఇవ్వడంతో పాటు, కక్షపూరితంగా నిబంధనల పేరుతో పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని దరియావలి అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, చంద్రబాబు చేసిన మోసాన్ని వివరిద్దామని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోలేదని, మాజీమంత్రి విడదల రజనీ ఆధ్వర్యంలో "బాబు షూరిటీ మోసం – గ్యారంటీ" కార్యక్రమాన్ని విజయవంతం చేసి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తమ బలాన్ని చాటాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుర్రిపాలెం రోడ్‌లోని పలు ఆలయాల్లోని అమ్మవార్లకు ఆషాడమాసం సారే



**తెనాలి, మేజర్ న్యూస్:** ఆషాడ మాసంను పురస్కరించుకొని స్థానిక బుర్రిపాలెం రోడ్ లోని పలు ఆలయాల్లోని అమ్మవార్లకు స్థానికులు ఆషాడమాసం సారేను సమర్పించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్ లోని శ్రీ పార్వతి దేవి సమేత శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో ఈవో హరిప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు స్వర్ణ వెంకట నాగ కుమార్ శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ఆషాడమాసం సారేను ఆదివారం భక్తులు సమర్పించారు. స్థానిక లక్ష్మీ నగర్, రెడ్ల బజార్ కు ప్రజలు భక్తులు అన్నదాన కమిటీ సభ్యులు గోపిశెట్టి నాగేశ్వరావు ఇంటి నుండి బయలుదేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పూజ నిర్వహించి సారే ను సమర్పించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ గత 40 రోజుల క్రితం ఎంతో వైభవంగా ప్రతిష్ట చేసుకున్న శ్రీ పార్వతి దేవి సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా భక్తులు సారే సమర్పించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామి, అమ్మవారు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అవుతు శ్రీనివాస రెడ్డి, పెద్ద సంఖ్యలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# సాయికృష్ణా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామంలో స్థానిక జడ్పీ హైస్కూల్లో సత్తెనపల్లి సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించిందని హాస్పిటల్ ఎండి డా.సింగరాజు సాయికృష్ణ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దమ్మాలపాడు పరిసర గ్రామ ప్రజలు సుమారు 370 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఎకో, ఊపిరితిత్తుల సామర్థ్యం తెలిపే పరీక్ష మొదలగునవి ప్రముఖ వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా చేసి వారికి తగిన సూచనలు, వైద్య సలహాలు ఇచ్చి మందులు కూడా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్య,గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌కి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శివప్రసాద్, ప్రముఖ ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ ఎం ఎల్ వి సాయికృష్ణారెడ్డి లు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లని దమ్మాలపాడు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు దుశాలువాతో సత్కరించి వారి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో సాయి క్రిష్ణ హాస్పిటల్ సిబ్బందితోపాటు ముప్పాల మండలం జడ్పిటిసి సిరిగిరి గోపాలరావు, ముప్పాళ్ళ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్ ,సిరిగిరి రాజు, షేక్ సిలారు ,మహిపతి బాబు ,రావూరి వెంకటేశ్వరరావు ,రుద్ర గడ్డ బుల్లబ్బాయి, మైనేని హరిబాబు, ఉప్పే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# చాగంటి వారి ఆశీస్సులు అందుకున్న సాహితీప్రియ పచ్చిపులుసు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక వ్యాపారవేత్త, ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత సాహితీప్రియ పచ్చిపులుసు సూర్యనారాయణ ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వర రావు ఆదివారం కాకినాడ గోశాల కార్యాలయంలో ఆశీర్వదించారు. రచయిత సూర్యనారాయణ దాదాపు ఐదు సంవత్సరముల నుండి ప్రతి రోజూ ఉజ్జయినీ మహా కాళేశ్వరుని అలంకారాలకు తదాత్మతను చెంది పరమేశ్వరుని ప్రతి రూపాలకు పాటను వ్రాస్తూ తన ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు లాంటి మహానుభావుల ఆశీస్సులు తీసుకోవాలనిపించి వెళ్ళడం జరిగిందని చెప్పారు. వారు తనని ఎంతో ఆప్యాయతతో పలుకరించారని తాను వ్రాసిన రెండు పాటలను కూడా పాడగా విన్నారని తెలిపారు. చాగంటి తన సాహిత్యంలో ఆర్ద్రత నిండి వుందని చాలా బాగా పాడారని ఆశీం-ర్వదించారని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రునికో నూలు పోగులా చాగంటి వారిని నమస్కరించుకోవడం వారికి చిరు సత్కారం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, వారి అశీస్సులతో ఆ మహేశ్వరునికి మరిన్ని పాటలను వ్రాసే శక్తిని పొందానని తెలియజేశారు. అశేష భక్త జన హృదయ పీఠాధిపతి చాగంటి కోటేశ్వర రావుని కలిసే అదృష్టం, ఆశీస్సులు పొందే భాగ్యం కల్పించినందుకు సహస్రావధాని కడిమెళ్ళ వరప్రసాద్‌కి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెదకూరపాడులో శ్రీ అంకమ్మ తల్లికి ఆషాఢం సారే సమర్పణ

▸ జలాభిషేకాలు పొంగళ్ళు నైవేద్యాలతో తల్లికి ఘనంగా వేడుకలు





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకూరపాడులో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం మహిళలు ఆషాఢం సారే సమర్పణ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు అమ్మవారికి 108 బిందెలతో జలాభిషేకం చేసి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి అలంకరణ గావించారు. ఆలయం నుండి మేళతాళాలతో మహిళలు పెద్ద ఎత్తున వీధులనుండి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో 108 రకాల వంటకాలు,వస్త్రాలు,పసుపు కుంకుమ గాజులు,పూలు, పండ్లు,తాంబూలము,ముత్తైదు వాయనములను శ్రీఅంకమ్మ తల్లికి సమర్పించారు. ఆలయ అర్చకులు ఎనుముల రాములు ఎనుముల గంగాధర్ పూజ క్రతువు నిర్వహించారు. శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు. ప్రతి ఏటా ఆషాఢమాసంలో అమ్మవారికి సారే సమర్పణ నిర్వహించడం జరుగుతుంది అని మహిళలు తెలిపారు.

# ప్రజల హక్కుల కోసం పోరాడిన సురభిరాజు

▸ సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:** జీవితపు చివరి నిమిషం వరకు ప్రజల కోసం పాటుపడిన నిబద్ధతగల కమ్యూనిస్టుపార్టీ పోరాట యోధుడు సురభి రాజని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ చెప్పారు. చిలకలూరిపేట ఏరియా సీపీఐ కార్యవర్గ సభ్యుడు, మండలంలోని వేలూరు గ్రామ నివాసి సురభిరాజు 51 ఇటీవల మృతి చెందారు. ఆయన సంస్మరణ సభ ను ఆదివారం వేలూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలోనూ, ప్రజల హక్కుల కోసం, సామాజిక మార్పు కోసం సురభిరాజు కృషి చేశారని, ఆయన లేని లోటు పార్టీకి తీర్చలేనిదని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ఉద్యమించటమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. కమ్యునిస్టు పార్టీ సభ్యులు ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, గ్రామ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల,నాయకులు బొంత ధనరాజ్,మాజీ ఎంపీటీసీ బొంత సుబ్బారావు, బొంత వినయ్,బొంత రమణయ్య, లెనిన్ శాఖ కార్యదర్శి బొంతా కోటి తదితరులు పాల్గొన్నారు.

# "కోట శ్రీనివాసరావు" తెలుగు సినీ కోటలో రారాజు

▸ ప్రముఖ సైఫలాజిస్ట్ ఆరా మస్తాన్



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:**

కోట శ్రీనివాసరావు మృతితో తెలుగు చిత్ర సీమ ఒక యువ రాజును కోల్పోయిందని, ఎనభై ఏళ్లు దాటినా ఆయన నటించిన ప్రతి చిత్రంలో యువరాజే అని చిలకలూరిపేటకు చెందిన ప్రముఖ సైఫలాజిస్ట్ ఆరా మస్తాన్ అన్నారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి విచారకరమని సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళాసేవ, పోషించిన పాత్రలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఆరా మస్తాన్ గుర్తు చేసుకున్నారు. ఆయన మాటల్లోనే 2015 లో నేను నిర్మించిన "టెర్రర్" తెలుగు చిత్రం షూటింగ్ జరుగుతున్న సమయం నేను నిర్మాతనైన ఏనాడు షూటింగ్ స్పాట్ కు వెళ్ళినది లేదు. ఆ రోజు "కోట" సన్నివేశాల చిత్రీకరణ ఉన్నదని తెలియగానే హైదరాబాద్ జూబ్లీహిల్స్ లొకేష న్ కు వెళ్లాను. మా దర్శకుడు సతీష్ కాసెట్టి కోట కి సన్నివేశాన్ని వివరిస్తూ రెండు/మూడు రకాలుగా అభినయించవచ్చని చేసి చూపిస్తున్నారు వెంటనే కోట – డైరక్టర్ 'నేను 4/5 రకాలుగా చేసి చూపిస్తాను మీకు ఏది బావుందో సెలెక్ట్ చేసుకోండి' అన్నారు. సీనియర్ నటులు కావడంతో 'కోట' గారి మాటకు డైరక్టర్ ఎదురు చెప్పలేక 'సరే సార్ చేయండి' అన్నారు. కోట చేయడం ప్రారంభించారు. రెండు రకాలుగా చేసి చూపించేసరికి సెట్ లోని వాళ్లంతా ఆయన కాళ్లకు నమస్కరించడం తప్ప వేరే దారే కనబడలేదు. అంత అద్భుతంగా నటించి చూపించారు. ఆయన రంగస్థల కళా కారుడు కావడం, సీనియర్ నటుడు కావడంతో నటనలో కోట గారంటే ఏమిటో నాకు ఆరోజు అర్థం అయింది. కాకతాళీయమో, దేవుని దయో కానీ అదే రోజు కోట శ్రీనివాసరావుకుకు " పద్మశ్రీ " అవార్డ్ ప్రకటించ బడింది. వారి నటన చూడటానికి నేను వెళ్లిన రోజు ఆయనకు అంత పెద్ద అవార్డు రావడం నాకు మహదానందంగా అనిపించింది. వెంటనే కేక్ కట్ చేయించి సెట్లోనే సంబరాలు చేసుకున్నాము. మధ్యాహ్న భోజనం అనంతరం నేను కొద్దిమంది స్నేహితులము కలిసి వారితో కూర్చొని పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం ప్రారంభించాము వారు వెంటనే "ఏడ్వడం" ప్రారంభించారు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా ఆనంద భాష్పాలేమో అనుకునే లోపు ఆయన అంతరంగంలోని బాధను ఆవిష్కరించారు. "నా కొడుకు నీలానే ఉండేవాడయ్యా మంచి పర్సనాలిటీ.. అన్యాయంగా రోడ్ యాక్సిడెంట్ లో చనిపోయాడయ్యా బ్రతికి ఉండి ఉంటే ఎంతో ఆనంద పడేవాడయ్యా" అంటుండగానే నాకు కన్నీళ్ళు ప్రారంభమయ్యాయి. తిరిగి ఈ రోజు అవే కన్నీళ్లు కోట శ్రీనివాసరావు మీరు మళ్లీ జన్మించి మరు జన్మలో మరో మహానటుడిగా అవతరించాలని మస్తాన్ నివాళులు అర్పించారు.

# పథకాల అమలుపై ధైర్యంగా ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :**

ఇళ్లు లేనివారు లేవని బాధపడుతుంటే, ప్రభుత్వమిచ్చిన ఇళ్లలో ఉండకుండా వాటిని పాడు పెట్టడం సరికాదని, ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని, తమ జీవితాలు చక్కదిద్దుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా పట్టణంలోని 22, 08, 20,18 వార్డుల్లో పర్యటించిన ప్రత్తిపాటి రూ. 55లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలు.. అధికారులు, ఎమ్మెల్యేలమైన మా పనితీరుపై నేరుగా ముఖ్యమంత్రి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారని, అలా గతంలో జగన్ చేశాడా అని ప్రత్తిపాటి ప్రజలను ప్రశ్నించారు. జగన్ ఏమీ చేయలేదు కాబట్టే.. అడగలేదని, అలా అడిగే ధైర్యం ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని, ఎవరూ పనిచేయకపోయినా, ఆయన అనుకున్న విధంగా ప్రజల్ని సంతృప్తి పరచకపోయినా ముఖ్యమంత్రి ఊరుకోరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ ఇంట్లో కూర్చొని దొంగబటన్లు నొక్కి ప్రజల్ని మోసగించాడని, చంద్రబాబు నేరుగా ప్రజలవద్దకు వెళ్లి ఏంకావాలో చెప్పండని అడుగుతున్నారని, పనిచేసే నాయకుడికి .. చేయని నాయకుడికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు.

**ప్రభుత్వ పథకాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి :**

ప్రభుత్వం కట్టించిన ఇళ్లలో నివాసముండకుండా.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మంచిదికాదన్న ప్రత్తిపాటి, ఇళ్లు పొందిన వారు వీలైనంత త్వరగా గృహప్రవేశాలు చేయాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందించడంతో పాటు.. ఆ పథకాల్ని వారు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది.. అధికారులేదనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తాగునీటి సమస్య పరిష్కరించామని, ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలుంటే త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఐటీ రిటర్న్స్ వల్ల తన మనవరాలికి తల్లికి వందనం సాయం అందలేదన్న మహిళ విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి... సమస్య పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రజలు కోరిన విధంగా వార్డుల్లోని రోడ్లు.. డ్రైనేజ్ లనిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో 9800 పేద కుటుంబాల్ని పీ–4కింద ఎంపిక చేశారని, ఆ కుటుంబాలను అన్నివిధాల పైకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, బీజేపీ నాయకులు జయ రామీ రెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, అరెకట్ల కోటేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, షేక్ జమాల్ భాష, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, కౌన్సిలర్లు కూనల ప్రమీల, కొత్తకుమారి, కనమర్లపూడి లక్ష్మీ, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత

- విలక్షణ నటనతో వెండితెరను ఉర్రూతలూగించిన కోట
- అద్భుత నటనతో ప్రేక్షకులను మైమరిపించిన కోట
- పద్మశ్రీ, నంది అవార్డులు అందుకున్న మహానటుడు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

కొన్ని వందల సినిమాల్లో నటించి తెలుగువారి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు కోట శ్రీనివాసరావు తండ్రిగా, తాతగా, రాజకీయ నాయకుడిగా ఇలా ఎన్నో పాత్రలకు జీవం పోసిన ఆయన ఆదివారం ఉదయం కన్నుమూశారు.

పిసినారిగా పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తూనే, విలన్‌గా ముచ్చెమటలు పట్టించిన విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు. మధ్యతరగతి తండ్రి, అల్లరి తాతయ్య, అవినీతి నాయకుడు, కామెడీ విలన్, నవ్వించే పోలీసు, మాంత్రికుడు ఇలా ఎన్నో పాత్రలను తన నటనతో రక్తికట్టించారు. క్యారెక్టర్ ఆర్టిస్టుల్లో ఇతర భాషల నుంచి తెలుగు పరిశ్రమకు వచ్చిన వాళ్లే ఎక్కువ, మన నుంచి అక్కడికి వెళ్లిన వారు అరుదు. కోట శ్రీనివాసరావు మాత్రమే ఆ అరుదైన ముద్ర వేశారు. ఎస్వీ రంగారావు, కైకాల సత్యనారాయణ, రావు గోపాలరావుల శకం ముగిసిన తర్వాత ఆ లోటును కోట శ్రీనివాసరావు భర్తీ చేసిన నటుడనడంలో సందేహం లేదు. అందుకే అలీ నుంచి అమితాబ్ దాకా అందరికీ ఇష్టమైన నటుడయ్యారు. దాదాపు 750కి పైగా చిత్రాలో నటించి మెప్పించారు.

**మినిస్టర్ కాశయ్య (ప్రతిఘటన) :**

వెండితెరపై విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు. 'ప్రతిఘటన' విజయశాంతి, చరణ్‌రాజ్‌లతో పాటు కోట శ్రీనివాసరావు జీవితంలోనూ ప్రత్యేక సినిమాగా నిలిచిపోయింది. 'నమస్తే తమ్మీ...' అంటూ తెలంగాణ యాసతో మినిస్టర్ కాశయ్యగా అదరగొట్టారాయన. సినిమాల్లో తెలంగాణ మాండలికం ప్రాముఖ్యత పెరిగేందుకు దోహదం చేసిందీ పాత్ర. ఆ డైలాగ్స్‌ను పండించేందుకు పట్టుబట్టి మరీ ఆ యాసను నేర్చుకున్నారు. విలన్ కాళీ(చరణ్ రాజ్)కి అండగా నిలబడే అవినీతి మంత్రిగా, కిరాతకుడిగా ఆయన నటనకు విశేష స్పందన వచ్చింది. 'ప్రతిఘటన' ఘనవిజయం సాధించడంలో, కోట కెరీర్‌ను మలుపుతిప్పడంలో మినిస్టర్ కాశయ్య పాత్ర ముఖ్య భూమిక పోషించింది. ఆ తర్వాత ఆయన కెరీర్‌లో ఇలాంటి పాత్రలనేకం చేసి మెప్పించారు.





**అహ నా పెళ్లంటలో అద్భుత నటన :**

వెండితెరపై విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు. 'ప్రతిఘటన' విడుదలైన ఏడాదిలోనే సూపర్ హిట్టయిన జంధ్యాల చిత్రం 'అహ నా పెళ్లంట'. రాజేంద్రప్రసాద్, రజని హీరోహీరోయిన్లుగా నటించారు. పిసినారి లక్ష్మీపతిగా కోట నటనను ఒక్కమాటలో వర్ణించలేం. అంత అద్భుతంగా నటించారు. నీళ్ల ఖర్చు, సబ్బు ఖర్చు, డబ్బు ఖర్చు తగ్గుతుందని బట్టలకు బదులు న్యూస్ పేపర్లు చుట్టుకోవడం, కోడిని చూరుకు వేలాడదీసి కోడికూర తింటున్నట్టు అనుభూతి చెందడం లాంటి సన్నివేశాలు కడుపుబ్బా నవ్వించాయి. అందుకే అరగుండు(బ్రహ్మానందం)తో కలిసి లక్ష్మీపతి పంచిన వినోదం ఇన్నేళ్లయినా గుర్తుండిపోయింది. ఈ సినిమా హిట్టయ్యాక తెలుగులో బిజీ నటుడు అయిపోయారు. ఇలాంటి పిసినారి పాత్రలనే 'ఆ నలుగురు', 'ఆమె' సినిమాల్లోనూ పోషించారు.

**గణేష్ సినిమాలో క్రూరమైన విలన్‌గా :**

వెండితెరపై విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు. కామెడీ విలన్‌గానే ఎక్కువగా గుర్తుండిపోయే కోట.. గణేశ్ సినిమాలో క్రూరమైన విలన్ పాత్రలో వణుకు పుట్టించారు. ప్రజల రక్తం తాగే ఆరోగ్య మంత్రిగా ఆయన పలికించిన హావభావాలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉంటాయి. హీరో ఇంటికొచ్చి ఇచ్చే వార్నింగ్, కిడ్నీ మాఫియాను నడిపించే పలు సన్నివేశాల్లో తానెంతటి నటుడనేది తెలిసిపోతుంది. ఆ సినిమాలో ఆహార్యం కూడా భయంకరంగా ఉంటుంది. గుండుతో, భయంకరమైన కళ్లతో చూస్తేనే వణుకు పుట్టేలా ఉంటుంది. ఆ పాత్రకు నూరుశాతం న్యాయం చేసి సినిమా విజయంలో భాగమయ్యారు.





**గురు నారాయణ (గాయం) :**

'గద్దైతే నేను ఖండిస్తున్న' అంటూ గురు నారాయణ్ పాత్రతో తెరపై చేసిన సందడి తక్కువేమీ కాదు. జగపతిబాబు హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన క్రైమ్ డ్రామా 'గాయం'. నటుడిగా జగపతిబాబుకి మంచి గుర్తింపు తీసుకొచ్చిన ఈ సినిమాలో కోటశ్రీనివాసరావు గురు నారాయణ్‌గా అదరగొట్టారు. తెలంగాణ యాసను ఒంట బట్టించుకుని ఆయన పలికిన సంభాషణలకు మంచి పేరొచ్చింది. సినిమా ఆద్యంతం కోట విలక్షణమైన నటనతో కట్టిపడేస్తారు. జర్నలిస్ట్‌గా రేవతి అడిగే ప్రశ్నలకు తింగరి సమాధానాలిస్తూ ఆకట్టుకుంటారు. ఇదీ ఆయన కెరీర్‌లో మరిచిపోలేని పాత్రే.




**మనీ చిత్రంలో ఆకట్టుకున్న కోట నటన :**

'భద్రం బీకేర్ ఫుల్ బ్రదరు..భర్తగా మారకు బ్యాచిలరు' అనే పాటతో పెళ్లి వద్దని హితబోధ చేసే అల్లాదీన్‌గా 'మనీ' సినిమాలో ఆకట్టుకుంటారు కోట. ఆర్జీవీ నిర్మించిన ఈ చిత్రంలో బట్లర్ ఇంగ్లీష్‌తో ప్రేక్షకులను మనసారా నవ్వించారు. దీనికి కొనసాగింపుగా వచ్చిన 'మనీ మనీ'లోనూ ఇదే పాత్రతో వచ్చీరాని ఇంగ్లీష్‌తో కామెడీ పండించారు. అందులో పురాణాల మీద, నీతి నిజాయతీల మీద చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకుంటాయి.

**మామగారులో పోతురాజు గా విలక్షణ నటన :**

కోటశ్రీనివాసరావు, బాబు మోహన్‌లది సూపర్ హిట్ కాంబినేషన్ అనేది తెలిసిందే. వీళ్లు ఇద్దరూ ఉంటే చాలు సినిమా సగం సక్సెస్ అయినట్టే అనేంతగా ఈ జోడి హిట్టయింది. ముత్యాల సుబ్బయ్య తీసిన 'మామగారు'లో ఈ జంట చేసిన కామెడీకి పొట్టచెక్కలయ్యేలా నవ్వారు తెలుగు ప్రేక్షకులు. ఈ చిత్రం విజయం సాధించడంలో వీళ్లిద్దరి కామెడీ కీలక భూమిక పోషించింది. పోతురాజుగా కోట శ్రీనివాసరావు నటన సినిమాకే హైలైట్. ఆ తర్వాత 'ఏవండీ ఆవిడొచ్చింది', 'చిన రాయుడు', 'రాజేంద్రుడు గజేంద్రుడు' ఇలా దాదాపు 50 సినిమాలకు పైగా వీరిద్దరూ కనిపించి థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించారు.

**హలో బ్రదర్ చిత్రంలో ఆకట్టుకున్న పాత్ర :**

నాగార్జున బ్లాక్ బస్టర్ చిత్రం 'హలోబ్రదర్'లో తాడి మట్టయ్యగా నటించి ప్రేక్షకులకు కితకితలు పెట్టించాడు. ప్రమోషన్ కోసం పడే పాట్లు, అందుకు తన కానిస్టేబుల్‌తో జరిగే కామెడీ మంచి వినోదాన్ని పండించింది. సినిమా అంతా నవ్వించిన కోట..చివరిలో మల్లికార్జున రావు పాత్ర మరణించాక కన్నీళ్లు పెట్టిస్తారు. అలా నవ్వించడంలోనైనా, ఏడిపించడంలోనైనా తనకు తానే సాటి అని నిరూపించారు.

**కితకితలు పెట్టించిన కోట పాత్ర :**

'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు' చిత్రంలోనూ కోట కామెడీ కితకితలు పెట్టిస్తుంది. వారసుడు కావాలని కోరుకునే తండ్రిగా, మనవడు వచ్చాక చేసే అల్లరి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. హీరోలకు తండ్రిగానే కాకుండా తాతగానూ నటించి మెప్పించారాయన. 'పెళ్లైన కొత్తలో' తన మనవడి(జగపతి బాబు)దాంపత్యం బంధం బలపడేందుకు కృషి చేసే తాతగా మెప్పించారు. ఇలాంటి తాత పాత్రలే 'రాఖీ', 'బృందావనం' లాంటి పలు సినిమాల్లో నటించి ఆకట్టుకున్నారు. తాతగా ఆయన చేసిన అల్లరి మంచి వినోదాన్ని పంచింది.

**కంటతడి పెట్టించిన పాత్రలో రాణింపు :**

జీవితంలో ఇంకా స్థిరపడని కొడుక్కి మధ్యతరగతి తండ్రి పాత్రలో కంటతడి పెట్టించారు కోట. 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' సినిమాలో వెంకటేశ్ నాన్నగా చేసి ప్రేక్షకుల హృదయాలు గెలుచుకున్నారు. 'ఆఖరి రోజుల్లో తండ్రికి ఒక ముద్ద పెట్టేవాడు కొడుకు, చచ్చేదాక ఇలా గుండెల మీద తన్నేవాడు కొడుకు కాదు' లాంటి డైలాగ్స్‌తో మనుసుల్ని తడి చేస్తారు. పైకి గంభీరంగా కనిపిస్తూనే లోపల ప్రేమను నింపుకొన్న నాన్నగా ఆ పాత్రకు ప్రాణం పోశారాయన. టాలీవుడ్ వెండితెర నాన్న పాత్రల్లో వాస్తవానికి దగ్గరగా ఉండి మనసును మెలిపెట్టిన పాత్రల్లో ఇదొకటి. ఇలాంటి పాత్రే 'బొమ్మరిల్లు' సినిమాలోనూ పోషించారు. అందులో జెనీలియాకు నాన్నగా చేశారు.

**గబ్బర్ సింగ్.లోతాగుబోతుగా..గాయకుడిగా :**

'గబ్బర్ సింగ్'లో శ్రుతిహాసన్ తండ్రిగా నటించారు. ఆ పాత్ర కోసం గాయకుడిగానూ మారారు. 'మందు బాబులం' పాట మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఇందులో తాగుబోతు తండ్రిగా కోట నటనకు మచ్చ పెట్టలేం. తన కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన పాత్రల్లాగే దీన్ని పండించారు. ఆయన గొంతు సవరించి పాడిన ఆ పాటతో పాటే భాగ్యలక్ష్మీ(శృతిహాసన్) తండ్రి క్యారెక్టర్ కూడా హిట్ అయింది. తెలుగులో దాదాపు 750 చిత్రాలకు పైగా వరకు నటించి తెలుగు నాట చెరిగిపోని ముద్ర వేశారు కోట. ఇతర భాషల్లోనూ నటించి అక్కడా తన ప్రతిభను చాటుకున్నారు. తమిళం, కన్నడం, హిందీ, మలయాళం సినిమాల్లో నటించారాయన. 'సర్కార్' సినిమాలో సెల్వర్ మణిగా నటించి అమితాబ్ ప్రశంసలు అందుకున్నారు. 'డార్లింగ్', 'రక్త చరిత్ర', 'భాఘీ' లాంటి పలు బాలీవుడ్ సినిమాలతో అక్కడా ఆకట్టుకున్నారు. 'సామి' సినిమాతో తమిళంలోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన అక్కడ దాదాపు సుమారు 30 చిత్రాల్లో చేశారు. 'తిరుపాచి', 'పరమశివన్', 'కో', 'అరణ్మని' లాంటి చిత్రాల్లో చేసిన పాత్రలతో అక్కడా మంచి గుర్తింపు వచ్చింది. మలయాళంలో 'ది ట్రైన్', కన్నడంలో 'రక్త కన్నీరు', 'లవ్', ' నమ్మ బసవ' వంటి పరభాష చిత్రాల్లో చేసి తన ప్రతిభను నిరూపించుకున్నారు. అసమాన నటనను ప్రదర్శించి చిత్ర పరిశ్రమలు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.

## మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల వేదిక అమలు: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వ్యవస్థ ను నేడు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## విలక్షణ నటులు కోట శ్రీనివాసరావు

### కోట కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన పవన్

**గుంటూరు, మేజర్ న్యూస్:** తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష... యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. ఓ పిసినారిగా, ఓ క్రూరమైన విలన్ గా, ఓ మధ్య తరగతి తండ్రిగా, ఓ అల్లరి తాతయ్యగా ఏ పాత్రలోనైనా ఒదిగిపోయారు. 1999-2004 మధ్య శాసన సభ్యుడిగా సేవలందించారు. కోట శ్రీనివాసరావు తో మా కుటుంబానికి మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. అన్నయ్య చిరంజీవి నటించిన ప్రాణం ఖరీదుతోనే కోట చిత్ర సీమకు పరిచయం అయ్యారు. నా మొదటి చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయిలో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తరవాత గోకులంలో సీత, గుడుంబా శంకర్, అత్తరింటికి దారేది, గబ్బర్ సింగ్ తదితర చిత్రాల్లో కలసి నటించాము. కోట శ్రీనివాసరావు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి కోట శ్రీనివాసరావు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## 42వ డివిజన్‌లో రూ.1.18 కోట్ల పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమ నియోజవర్గం 42,25వ డివిజన్ లో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ప్రజలు జననీరాజనం పలికారు. గత వైసిపి హయాంలో టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట్ల అభివృద్ధి అనే ఊసులేని విధంగా ప్రవర్తించి ప్రజలను ఇబ్బంది పెడితే, ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి నాయకత్వంలో కోట్లాది రూపాయలు పనులు చేపట్టారని 42వ డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 42వ డివిజన్ లో ఉన్న వడ్డెగూడెంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అలాగే తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరగా, సానుకూలంగా స్పందించి, అర్హులైన ప్రతి ఒక్కరికి టిడ్కో ఇళ్లు, పట్టాల అందిస్తామని హామీనిచ్చారు. అనంతరం నవభారత్ నగర్ 2వ లైన్ లో రూ.53 లక్షలతో సీసీ డ్రెయిన్లు మరియు రూ.65.50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం. మొత్తం 1కోటి 18లక్షల50వేల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి,మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. అలాగే 25వ డివిజన్ లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి పార్టీ నేతలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఘన స్వాగతం పలికారు. అభిమానులు భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం తరువాత ప్రజల్లో వస్తున్న తమకు అపూర్వ స్వాగతం పలకటంతో పాటు, 2029లో కూడా ఇదే ప్రభుత్వం రావాలని ప్రజలు చెప్పటం సంతోషంగా ఉందని, వెనుకబడిన 25వ డివిజన్ కి కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్ రూపురేఖలు మార్చామని, శానిటేషన్ సమస్యను తొలగించామని, డివిజన్ లో రోడ్లు, డ్రెయిన్లు మరియు కల్వర్టుల నిర్మాణాలు చేపట్టామని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవటం పట్ల ప్రజల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థం అవుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్, గాలం వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాసరావు, సుకవాసి శ్రీనివాసరావు, కూసం కిరణ్ కుమార్ రెడ్డి, పున్నయ్య, పాకలపాటి శ్రీకాంత్, నున్నా రమేష్,సురేష్, జొన్నకూటి రాజేంద్ర ప్రసాద్, ఖాజా ఖాన్, చిన్నబ్బాయ్, ముజీబ్, కోటయ్య, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావంతో కృషి చేస్తున్న సన్ సంస్థ అభినందనీయం

### మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సేవాభావంతో పేద విద్యార్థులను, అనాథ బిడ్డలను, అంగ వైకల్యంతో విద్యను అభ్యసిస్తున్న ప్రతిభ గల విద్యార్థులకు తోడ్పాటు అందించడానికి స్టూడెంట్స్ యూనియన్ ఫర్ ఇండియా (సన్) చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈనెల 13వ తేదీ ఆదివారం గుంటూరులోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం హాలులో సన్ సంస్థ 12వ వార్షికోత్సవం సన్ సంస్థ వ్యవస్థాపకుడు యశ్వంత్ నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ 2013లో ప్రారంభమైన సన్ సంస్థ గత 12 సంవత్సరాలుగా గుంటూరు జిల్లాలో ప్రతిభ గల వందలాది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తూ చేయూత అందిస్తుందన్నారు. విద్యార్థి దశలోనే యశ్వంత్ ,సాయి, ఆదిశేషు లాంటి విద్యార్థులు ముందుకు వచ్చి సన్ సంస్థను స్థాపించి విద్యార్థి లోకానికి ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అట్టడుగున 36వ స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. సన్ లాంటి సంస్థలు అనేకం ఏర్పడి ఆంధ్రప్రదేశ్ ను అక్షరాంధ్రగా మార్చాలని కోరారు. గుంటూరు నగరంలో నేస్తం, మానవత, కోవిడ్ ఫైటర్స్, రుద్రా చారిటబుల్ ట్రస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్, కార్మెల్ సేవా సదన్, అభినందన ఫౌండేషన్ లాంటి సంస్థలు బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. సన్ సంస్థ వ్యవస్థాపకులు యశ్వంత్ ప్రసంగిస్తూ పేద విద్యార్థులకు 5 లక్షల రూపాయల స్కాలర్ షిప్ లను 12వ వార్షికోత్సవ సందర్భంగా అందిస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ %ڈ% టెక్నాలజీ సెక్రటరీ సిహెచ్. రామకృష్ణ మూర్తి, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, అపెక్స్ వ్యవస్థాపకులు కె. నాగేశ్వరరావు, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ దిలీప్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డాఎం డి. ప్రసాద్, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు. 25 మంది ప్రతిభ గల విద్యార్థులకు 5 లక్షల రూపాయల స్కాలర్ షిప్ లను అందించారు. దాదాపు 200 మంది విద్యార్థులు, తల్లితండ్రులు హాజరైనారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

## ప్రతి ఇంటికీ సుపరిపాలన చేరువకావాలి

- కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండండి
- పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికీ సుపరిపాలన చేరాలని, ఈ విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే వారథులని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన అందించామని, దీనిపై ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత కేడర్ దేనని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టామని, దీని గురించి విస్తృతంగా చర్చ జరగాలని సూచించారు. మీ ప్రాంతాలలో ఏ సమస్య వచ్చినా ముందుగా నాయకుల దృష్టికి రావాలని తెలిపారు. ప్రజలు స్వయంగా తనను కలిసే ముందు నాయకుల ద్వారా తనకు సమాచారం అందాలని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే 80 శాతం పూర్తి చేశామని, దీని గురించి ప్రజలకు చెరువు కావాలని చెప్పారు. తల్లికి వందనం లబ్దిదారులు సంతోషంగా ఉన్నారని, ఇంకా ఎవరికైనా అర్హులకు అందకపోతే వెంటనే నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే నాలుగేళ్లలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.